# Awareness of Cyber Crime

The resource person Prabhakar, Cyber-crime SP, Mangalagiri Station, said “Creating awareness on cybercrimes among student population is of crucial importance. We need to substantially improve our knowledge regarding internet safety and issues of illegal internet usage to prevent cybercrimes. Most crimes in recent days have been committed using computers as a tool.” He further added that while some criminal cases have come to light, many have not. These crimes occur not only in our states but also at national and international levels. He expressed his regret that young people are behind such criminal activities.

Students were also made aware of different types of cybercrimes such as email bombing, hacking, salami, phishing, identity fraud, ATM skimming, web banking, cyber stalking, online lottery fraud etc.

Principal, Dr. G.V.K.S.V.Prasad in his presidential address said that in a number of cases, phone calls & messages of students are recorded and they are blackmailed on the basis of these records and video footages. He advised students to refrain from sending photographs to strangers on social network and sharing personal ideas with them, as it could get them into trouble.











ఆంధ్రప్రభ

# సైబర్ నేరాలపై.. విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ఉంగుటూరు, డిసెంబరు 28 (ప్రభన్యూస్): సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సైబర్ క్రైమ్ అదనపు ఎస్పీ ప్రభాకర్ అన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ సైబర్ స్టాకింగ్, సైబర్ గ్రూమింగ్, హానీ ట్రాప్, ఓటిపి తదితర నేరాల నుంచి విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి అవలంబించాల్సిన అంశాలు విద్యార్థులు తప్పని సరిగా తెలుసుకోవాలన్నారు. నేరగాళ్ళు ఉచిత గేమ్‌లు పంపడం, లక్కీ విన్నర్స్ అని వారితో సాన్నిహిత్యం పెంచుకుని యువతే లక్ష్యంగా చేసుకుని వారిని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు చేయడంతో పాటు పెడదారి పట్టిస్తున్నారు. ఈ అంశాల పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఇతరులకు అవగాహన కల్పించి చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్‌వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ డాక్టర్ వి. శ్రీహరిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




29/12/2023 | Krishna | Page : 12
Source : http://epaper.prabhanews.com/

ABN
ఆంధ్రజ్యోతి

# సైబర్ నేరాలపై ఉషారామాలో అవగాహన సదస్సు

ఉంగుటూరు, డిసెంబరు 28 : ప్రస్తుత సమాజంలో అనూహ్య రీతిలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని మంగళగిరి సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వుండాలని సైబర్ స్టాకింగ్, సైబర్ గ్రూమింగ్, హనీట్రాప్, ఓటీపీ తదితర నేరాల నుంచి తమను తాము రక్షించుకునే మార్గాలపై విద్యార్థులు అవగాహన కలిగివుండటంతోపాటు ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు తెలియని మెస్సేజ్‌లపై క్లిక్ చేయరాదని తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు ఇతరులతో పంచుకోవద్దని, ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెస్సేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ ఏఎస్పీ ప్రభాకర్

# సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి: సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్

## ఉషారామ లో సైబర్ నేరాల పై అవగాహానా సదస్సు



**ఉంగుటూరు, ఉదయతార :** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహాన కలిగి ఉండాలని మంగళగిరి సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ అన్నారు.ఉంగుటూరు మండలం ,తేలప్రోలు గ్రామంలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ సైబర్ స్టాకింగ్, సైబర్ గ్రూమింగ్, హాసి ట్రాప్, ఓటిపి తదితర నేరాల గురించి వివరించారు.తమను తాము రక్షించుకోవాలనే మార్గాలపై విద్యార్థులు అవగాహన కలిగి ,ఇతరులకు అవగాహాన కలిగించాలన్నారు. సైబర్ నేరగాళ్ళు ఉచిత గేమ్ లు పంపటం , మీరు లక్కీ విన్నర్స్ అని వారితో సాన్నిహిత్యాన్ని పెంచుకోవడం ద్వారా పిల్లలను లక్ష్యంగా చేసుకుంటున్నారన్నారు. గంజాయి ఇతర డ్రగ్స్ కు బానిసలుగా విద్యార్థులను మారుస్తున్నారని వివరించారు. దీనిపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా జీవీకేఎస్వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి శ్రీహరిబాబు, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇంజనీర్స్ లక్కీ విన్నర్స్ ఉచిత గేమ్‌లవైపు వెళ్ళవద్దు... అడిషనల్ ఎస్పీ

**గన్నవరం,డిసెంబర్ 28 ప్రభ న్యూస్ డైలీ**

ఉచిత గేమ్స్ ,లక్కి విన్నర్స్ అంటు పలురకాల ఆఫర్లు ,యాప్‌లవైపు ఇంజనీర్లు దృష్టి పెట్టవద్దని సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ హెచ్చరించారు. గురువారం ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు జరిగింది. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సైబర్ స్టాకింగ్ ,సైబర్ గ్రూమింగ్ ,హనీట్రాఫ్ .ఓ.టిపి తదితర నేరాలు ఎలా జరుగుతాయో



అంటూ వివరిస్తూ, వాటినుంచి ఎలా తప్పించుకోవాలి, రక్షించుకోవాలంటూ తెలియజేశారు. లక్కి విన్నర్స్ అంటూ మీతో సానిహిత్యం పెంచుకుంటూ ముగ్గులో దింపి ,వారిచేత గంజాయి, ఇతర డ్రగ్స్‌లకు అలవాటు చేస్తారని ,కనుక తస్మాత్‌జాగ్రతా అంటూ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డాక్టర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు...